BHARATH SAMACHAR DIGITAL

13, అక్టోబర్ 2025, సోమవారం భారత్ సమాచార్

మహిళలకు ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్షలు



భారత్ సమాచార్.నెట్, కృష్ణా జిల్లా : మహిళల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా, పింక్ అక్టోబర్ సందర్భంగా ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్షల శిబిరాన్ని జిల్లా కలెక్టర్ డి.కె బాలాజీ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. పింగళి వెంకయ్య వైద్య కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో, అడ్వాన్స్‌డ్ మొబైల్ డయాగ్నస్టిక్ యూనిట్ వాహనాన్ని కూడా కలెక్టర్ అవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కుటుంబంలో మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. వేలాది రూపాయలు ఖర్చయ్యే అల్ట్రాసౌండ్, మామోగ్రామ్ వంటి పరీక్షలను ప్రభుత్వం మహిళల కోసం ఉచితంగా నిర్వహిస్తోందని తెలిపారు.

ఈ ఉచిత వైద్య పరీక్షలు ఇకపై ప్రతి సోమవారం, గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అందుబాటులో ఉంటాయి. అలాగే, మంగళవారం, శుక్రవారం సంచార వాహనం ద్వారా క్షేత్రస్థాయిలో పరీక్షలు నిర్వహిస్తారని అధికారులు తెలిపారు. పరీక్షల వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చిన కలెక్టర్, ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మరిన్ని కథనాలు :

> గుంటూరు జీజీహెచ్‌కు రూ.20 కోట్ల విరాళం

© 2025 Bharath Samachar